ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేటు

	స్థానిక పేటంటు ద్వారా	పోస్టు ద్వారా	రేమనడ ద్వారా
ఒక వేటకు	4.00	4.66	6.40
మూడు నెలలకు	14.88	16.30	19.00
ఆరు నెలలకు	28.76	33.76	38.00
సంవత్సరానికి	55.42	67.00	76.00

పేపరాటమీ సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

వెండి వ్యాపారస్థులకు శుభవార్త!!
ఆధునిక పద్ధతులలో
అనుభవజ్ఞులైన పనివారలచేత
వెండి టంచు
గ్యారంటీగా టంచుచేసి ఇవ్వగలసంస్థ
ఒక వర్షాయం ఎయిచేసిన మీకు విశ్వసనీయమైన
తేజాపు జ్ఞానోబ అండ్ కంపెనీ
సికింద్రాబాదు బులియన్ యెక్స్చేంజ్
మహాకాళి స్ట్రీట్ సికింద్రాబాదు ఫోన్: 16171

సంపుటి 12 : సంచిక 109 * సికిందరాబాద్ 20—1—1972 గురువారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

తెలంగాణా సమస్యలపై ప్రభుత్వ వైఖరిని వివరిస్తూ త్వరలో ప్రకటన

పార్టీకి, ప్రభుత్వానికి మధ్య విభేదాలు లేవని ముఖ్యమంత్రి పి. వి. వివరణ

ప్రధానమంత్రి ఇచ్చిన ఆదేశాలను పూర్తిగా అమలు చేస్తామని స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 19

తెలంగాణాకు సంబంధించిన అన్ని సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వము త్వరలో తన వైఖరిని స్పష్టం చేస్తుందనీ, రాష్ట్ర కాంగ్రెస్‌కూడా ఈ విషయంలో తన విధానాన్ని త్వరలో స్పష్టంగా ప్రకటిస్తుందని ముఖ్యమంత్రి పి వి. నరసింహారావు నేడు హామీ ఇచ్చారు.

తెలంగాణాకు సంబంధించిన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వము, రాష్ట్ర కాంగ్రెసు కలసికట్టుగా సమస్యలన్నీ పరిష్కరించేస్తాయనీ ఈ విషయంలో ఎట్టి అనుమానాలకు ఆస్కారం లేదనీ ఈ విషయంలో ప్రధాని ఇచ్చిన ఆదేశాలకు ఇటు ప్రభుత్వమూ అటు కాంగ్రెసు సంపూర్ణ కట్టుబడి ఉన్నాయనీ ఈ ఆదేశాలను ఖచ్చితంగా అమలు జరుపుతామనీ ఆయన నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

తెలంగాణకు సంబంధించిన సమస్యలపై ప్రధాని ఇచ్చిన ఆదేశాలను ఎంత వరకు అమలు చేసారనీ, మిగతాని అమలు చేయడానికి ఎట్టి చర్యలు గైకొనదలచినదనీ, స్పష్టంగా చెప్పాలంటూ ఒక ప్రకటన జారీచేయవలసిందేనని, ఈవిషయం ప్రధానితోకూడా నివేదిస్తామనీ ముఖ్యమంత్రి చెప్పారు.

తెలంగాణా సమస్యపరిష్కారానికంటూ సమావేశమైన ఉద్యమకారులను కాంగ్రెస్‌లో విలీనమయి సమర్థంచేస్తే వారి సూచనలకు గురించిగానీ మరోవ్యక్తంగా కేల్కొనే ప్రధాని ఆదేశాలు కార్యక్రమం గురించి గానీ ముఖ్యమంత్రి తన అభిప్రాయాలేవీ చెప్పకుండా "సమస్యల స్వరూప స్వభావాలను తెలుసుకున్నాము. ఇక పరిష్కారానికి చర్యలు గైకొనవలసియున్నది" అని మాత్రమే ముక్తసరిగా సమాధానమిచ్చి దాటవేసారు.

రాజకీయ, పరిపాలనా రంగాలలోనూ తెలంగాణాకు సంబంధించిన అన్ని రంగాలలోని సమస్యలపరిష్కారానికై ఉద్దేశించిన ప్రధాని ఆదేశాలు మాముందు ఉన్నాయి. మేము ఈ ఆదేశాలను అమలు చేస్తామని ఆయన అన్నారు.

తెలంగాణా సమస్యల విషయంలోఅసలు ఏమీనా చేసుకా మో లేదా సరే అనుమానాలు కొన్ని వర్గాలకు కలిగినదీ కాబట్టి పరిస్థితి స్పష్టంగా చెప్పదలచామనీ, ఏదీ ఏమైనా ఈవిషయంలో ఎవరికీ ఎట్టిసందేహాలుకలగడ సవరించలేదని శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

ప్రధాని ఆదేశాలు ఎంతవరకూ అమలు చేసినదీ ఇకముందు ఎట్టిచర్యలు గైకొనదలచుకున్నదీ స్పష్టంగా వివరిస్తూ అమెకు ఒకవివేచికపంపుతామని ఆయన చెప్పారు.

సంవత్సరాంతంలోగా పి. సి. సి. ఎన్నికలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 19

ఈ సంవత్సరాంతంలో పి.సి.సి. ఎన్నికలు జరుగగలవని ఎ. ఐ. సి. సి అధ్యక్షులు మహ్మద్ ఇస్మాయిల్ నేడు తెలిపారు.

పార్టీసభ్యులలో సిగాసిరైగా బూటకపు వారిని, బూటకపు నిత్యత్వం లేకుండా చేయడానికి తగు పద్ధతులను ఆలోచించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

రాజస్థాన్ అసెంబ్లీకి పోటీ చేయడానికి జర్కతుల్లా నిర్ణయం

జైపూర్, జనవరి 19 (యుఎన్ఐ)

వచ్చే ఎన్నికలలో రాజస్థాన్ విధాన సభకు తాము పోటీచేయనున్నట్టు రాజస్థాన్ ముఖ్యమంత్రి జర్కతుల్లా ఖాన్ నేడు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో సంప్రతించి తాము ఏ నియోజకవర్గంనుండి పోటీ చేయాలో నిర్ణయించుకుంటామని ఆయన తెలిపారు.

'జంగ్' సంపాదకుని విడుదలకు హైకోర్టు ఆదేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 19

గత డిసెంబరు 14వ తేదీన జాతీయ విడోహ కార్యక్రమాలకు పూనుకున్నారనే ఆరోపణపై నిగం పోలీసులు ప్రత్యేకవిభాగం అరెస్టుచేసిన ఉర్దూ వారపత్రిక "జంగ్" సంపాదకుడు శ్రీ మరుజా ముజీ లేకారీ విడుదలకై హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె. వెంకట్రామయ్య, జస్టిస్ టి. చెంచయ్య నేడు ఉత్తర్వు జారీ చేశారు.

బొంబాయి నుండి వెలువడే "కరెంటే" అనే ఆంగ్ల వార పత్రికలో వెలువడిన వ్యాసాలు "మతపరమైన సామరస్యానికి విఘాతం కలిగించేవిగా ఉన్నాయి" అని ఆరోపిస్తూ ఆ పత్రికలో ఉర్దూలో వెలువడే "జంగ్" పత్రికలో ప్రచురించినందుకు దేశ భద్రతా చట్టం కింద దోషం చేసినట్టు అవుతున్నదనే కారణంతో పోలీసులు శ్రీ మరుజా ముజీ లేకారీని అరెస్టుచేయటంలో నిజమైన యాదనకు తావియ్యలేదని వ్యాయ మూర్తులు తమ ఉత్తర్వులో పేర్కొన్నారు.

జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో దొంగతో పెనుగులాటలో యువతి దుర్మరణం

మదర స్టేషన్ సమీపంలో జరిగిన సంఘటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 19

గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఆంధ్రా నుండి ఢిల్లీకి శ్రీమతి కౌసల్య బజాజ్ (వయస్సు 18 సంవత్సరాలు) తాతగారితో ప్రయాణిస్తుండగా ఢిల్లీ రైలు సేవన్ సమీపంలో రైలుక్రింద ప్రమాదవశాత్తు పడి చనిపోయింది. ఆమెనగలు దిల్లు పనిమనుషుల సూచనతో రైలు పెట్టెనుండి పరారీలో అపహరించుకొని వెళ్ళుతుండగా ఆమె కాలు పెనగులాడటంలో రైలుబడినుండి అవతలి వైపుకొచ్చింది. ఆమె పక్కనిమిం సంపత్సరాల కూతురు ఎలి దొంగతో పెనుగులాడుతుండగా చూచినది ఈ సూచనను తీసుకొని అన్నకి పాలపొగిలిగాడు. నేటి వేకువజామున ఈ సంఘటన జరిగినది కింబర్లుమండలోని ఉత్తర ప్రదేశీయులంతా ఆనవయంలో నిద్రలో పోతున్నారు ఈలేసు దర్యాప్తు జరుగుతున్నది.

ఇందిరా బ్రిగేడ్ వాలంటీర్ దీక్షాధారణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 19

కొత్తగా ఏర్పాటు చేసిన ఇందిరా బ్రిగేడ్ అనే కాంగ్రెస్ వాలంటీర్ దళం సభ్యులు నేడు ది కాంగ్రెస్ లక్ష్యాలు కార్యక్రమం పట్ల తమ విశ్వాసాన్ని వ్యక్తంచేస్తూ ఉరోజు దీక్షబూనారు. వీరితో ముఖ్యమంత్రి పి వి నరసింహారావు సమావేశమై ప్రసంగించారు. ఇందిరా బ్రిగేడ్ సభ్యులలో సమాజవ్యతిరేక శక్తులతో పోరాడుతున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అని ఆయన అన్నారు.

ఈ బ్రిగేడ్ యూనిఫారమ్ సింగరేణి, తెలంగాణ బ్రిగేడ్ మాండర్ శ్రీ ఎం. మనోహర్ రాష్ట్రంలోనే కాకుండా ఇతర ప్రాంతాలలోకూడా ఈ వాలంటీర్ దళాలను ఏర్పాటుచేస్తారని ఐదు వేలమంది వాలంటీర్లను చేర్చుకోవడమే లక్ష్యమని ఎ.పి.సి.సి. అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ తెలిపారు.

కాంగ్రెస్‌సంస్థకు అనుబంధంగా ఇందిరా బ్రిగేడ్ కాంగ్రెస్ సేవాదళ్ పనిచేస్తుందని మహ్మద్ ఇస్మాయిల్ తెలిపారు.

ఎ.పి.సి.సి. ప్రధానకార్యదర్శి ఎ. చక్రపాణికూడా ఈసందర్భంగా మాట్లాడారు.

ముఠాలకు అతీతంగా అభ్యర్థుల ఎంపిక: ఇస్మాయిల్ స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 19

కాంగ్రెస్ అభ్యర్థులలోని గ్రూపులతో పదేళ్ళ ఎన్నికల కమిటీకి సంబంధం ఉండబోదని రానున్న విధానసభ ఎన్నికలలో కాంగ్రెస్ టికెట్టుపై పోటీచేయదలచిన వారికి పదేళ్ళ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ ఇస్మాయిల్ తెలిపారు.

జిల్లాకాంగ్రెస్‌కమిటీల వంపినజాబితాలు నుండి తగినవారిని పదేళ్ళ ఎన్నికల కమిటీ ఎంపిక చేయగలదనీ జిల్లా కమిటీలపంపిన జాబితాలలో లేనివారిని ఎన్నికల కమిటీ ఎంపికచేయజాలదనీ అక్కడ పరిస్థితి నిదానంతో మాట్లాడుతూ మహ్మద్ ఇస్మాయిల్ తెలిపారు.

వచ్చే ఎన్నికలలో పార్టీ విజయావకాశాలకు నష్టం కలిగించే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారని పదేళ్ళ కాంగ్రెస్ అధ్యక్షులు హెచ్చరించారు.

కాంగ్రెస్‌వాదులలో గ్రూపులున్న విషయాన్ని ఇంతకుముందు మహ్మద్ ఇస్మాయిల్ ప్రస్తావిస్తూ, గ్రూపుతత్వం పార్టీకి కాని లేక ఎన్నికలలో పోటీకనే పార్టీ అభ్యర్థులకుకాని ఎట్టి నష్టం కలుగ లేదని చెప్పారు.

తెలంగాణా సమస్యకు సంబంధించిన ఆరు అంశాల పథకాన్ని చేర్చాలో లేదో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నిర్ణయిస్తారు.

పదేళ్ళ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ ఇస్మాయిల్ ఈ సమాధానాన్ని నేడు తెలిపారు. తమకు ఆరు అంశాల పథకం సంగతి తెలియదని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికకు అనుబంధంగా రాష్ట్రకాంగ్రెస్ ఏ అంశాన్ని చేర్చదలచినా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆమోదాన్ని పొందే లేక పథకాన్ని ఆమోదాన్ని కాని పొందవలసి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

అధికారకాంగ్రెస్‌లో తెలంగాణా ప్రజా సమితి ఆరు అంశాల పథకం ప్రతిపక్షంగా విరిపోయినదని అవధికాని పార్టీ సిద్ధాంతాల ప్రణాళికలో చేర్చాలని తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్‌కమిటీ ఆదేశం ఏకగ్రీవంగా కోరినది.

ఈ ఆరుఅంశాల పథకంలో తెలంగాణా ప్రాంతం సాధించిన అభివృద్ధిని ప్రధాని పరిశీలించిన తర్వాత 1974లో తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటుచేసే సమస్యను పరిశీలించవచ్చునని కోరిన

ప్రాంతీయకాంగ్రెస్ కమిటీ అభ్యర్థనను గురించి పదేళ్ళ కాంగ్రెస్ అధ్యక్షుడినిఇంతకుముందు వివరించగా తమకు ఆరు అంశాల పథకం సంగతి తెలియదని ప్రధాని అన్నారనీ తెలియదని ప్రధాని అన్నారనీ ఆయన తాత్పర్యకమాన్ని మాత్రం తాము గ్రహించామని అన్నారు. బహుశా ప్రాంతీయ కమిటీ ఆ అంశాన్ని ప్రస్తావనకుతెచ్చి నందునదానిని ఎ ఐ సి సి కాని లేక ప్రధాని కాని నిర్ణయించవలసి ఉంటుందని ఆయన అంటారు. ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో తెలంగాణా సమస్యలపరిష్కారమైతే తాము చూసినట్టు ముఖ్యమంత్రి తెలిపారని ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి అనుబంధ ఎన్నికల ప్రణాళికను ఒకటి చేర్చుతామని మహ్మద్ ఇస్మాయిల్ అన్నారు.

తమ పరిధిలోకి కొందరు సభ్యులు అభ్యంతరాన్ని చెప్పారని అది కాంగ్రెస్ సంస్థలోని ప్రత్యేకవాదులకు సమస్యను కలగజేస్తుందని వారు ఎన్నికలలో గెలిచే అవకాశాలను తగ్గించవచ్చునని అన్నారని మహ్మద్ ఇస్మాయిల్ వివరించారు.

ఈ అంశాన్ని ప్రధానికి వదిలివేసినందున తాము ఏమీ దీనిని గురించి మాట్లాడలేదని వారి అభిప్రాయమని ఆయన తెలిపారు.

ఈ రోజు కూడా ఆరు అంశాల పథకాన్ని ఎన్నికల ప్రణాళికలో చేర్చాలనే పరిస్థితి వచ్చినదా అని ఒక విలేకరి అడుగగా లేదని మహ్మద్ ఇస్మాయిల్ అన్నారు.

ఆరుఅంశాల పథకాన్ని ఎ.ఐ.సి.సి లేక ప్రధానికి వదిలివేయాలనేసూచనకు ముఖ్యమంత్రికూడా అంగీకరించారని పదేళ్ళ కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు.

పదేళ్ళ కాంగ్రెస్ అభ్యర్థులుగా తాము

(మిగతా 2వ పేజీలో)

మన స్వేచ్ఛకు అడ్డురాకపోతేనే విదేశాలనుండి సహాయ స్వీకారం

స్వయంపోషక స్థితిని సాధించుకోవాలని ప్రధాని ఇందిర ఉద్ఘాటన

పాట్నా, జనవరి 19 (యు ఎన్ ఐ)

విదేశాలు తాము ఇచ్చే సహాయాన్ని తరతరాలుగా మనదేశంపై ఉత్తిడి తీసుకొనే రాజకీయోద్దేశంతోటోపాటు నమ్మకం కలిగితేనే తప్ప విదేశాలనుండి సహాయం స్వీకరించటంలేని ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు.

ఇటీవలి యుద్ధంలో మన జాతిగడించిన అనుభవం, స్వీకరించే ఆధారపడాలన్న మన నిశ్చయాన్ని మరింత ధృవపరిచినదని ఆమె అన్నారు.

ఇక్కడికి 12 కిలోమీటర్ల దూరంలో బెహార్‌లో బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆమె పై విధంగా అన్నారు.

విదేశాలనుండి సహాయం తీసుకోకూడదని తాను చెప్పదలచలేదని, అ... అన్న పరిస్థితి ఏం దినప్పుడు విదేశీ సహాయం లేనిదే గడవనిస్థితికి దిగజారాలదనీ ఆమె అన్నారు

స్వాధీనత దురుద్దేశంతో ఇవ్వబడిన విదేశీ సహాయాన్ని స్వీకరించరాదని ఆమె అన్నారు.

స్వయం పోషకత్వ సాధనకై దేశం కొన్ని సంవత్సరాలుగా గట్టిగా కృషిచేస్తున్నందువలనే యుద్ధంలో విజయం సాధించగలిగామనీ, ఈ యుద్ధంలో మన సైనికులు ఇవయాగిరించిన ఆయుధాలు టాంకులను ఉత్పత్తిచేయడానికి సంబంధించిన పనులు ఇరవైనాలుగ్గంటల క్రితం తయారైనాయనీ ఆమె చెప్పారు

మన విజయానికి దారితీసిన అంశాలలో కేంద్రలో స్థిరమైన ప్రభుత్వం నెలకొని ఉండడంకూడా ఒకటనీ, యిదంతటి క్లిష్ట పరిస్థితులలో కేంద్రంలో సుస్థిరమైన ప్రభుత్వమే లేకపోయుండుంటే ఎటువంటి స్థితిలో ఉండేదో ఊహిస్తే భయంకలుగుతుందని ఆమె అన్నారు

మన సాయుధ బలాలవారికి దేశం రుణపడి ఉంది. వారి ధైర్యసాహసాలకు తోడ్పడ్డానుంది కాని కేవలం సేనలతో సేయదగ్గదేనను అయిపోలేము. దేశ ప్రజలందరు ఐక్యంగా ఒక్కటిపై నిలదొక్కుకోకపోతే బహుశా విజయం సాధ్యంకాకపోవచ్చు.

ఈ సందర్భాన్ని, ఐక్యతను అంత దృఢంగా కొనసాగించి దారిద్ర్య నిర్మూలించడానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడానికి కృషి చేయాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

రాజకీయ స్వాతంత్ర్య సాధనకై ఎంత కృషి, ఎన్ని త్యాగాలు అవసరమైనవో ఆర్థిక స్వాతంత్ర్య సాధనకుకూడా అంతే గట్టికృషి, అంతగా త్యాగాలు అవసరమనీ దారిద్ర్యాన్ని నిర్మూలించడానికై ఇంత కన్న ప్రయత్నంలో కూడిన మార్గాన ఇంతకంటె దూరం పయనించవలసి ఉన్నదనీ ఆమె అన్నారు.

"మీ గరీబీ హటావ్" నినాదంఏమైందని కొందరు పత్రికల నాయకులు నన్ను అడుగుతున్నారు. చేదిరికం కన్నంతకాలం ఈ నినాదంకూడా ఉంటుందనే నేను వారికి సమాధానమిస్తున్నాను. అది చాలా పెద్ద దేశం అందుకే చాలా సమయిపడవచ్చు కాని ఏనిమంతా ఒక్కటంగా కృషిచేస్తే త్వరగా సాధించగలం

తన పరిపక్వ విధానాలను ప్రతిపక్షం హేళన చేస్తూ వచ్చినదని, ఇప్పుడు కూడా చేస్తున్నదని ఆమె అన్నారు. "కాని మా విధానాలే సరియైనవని రుజువవుతున్నది

అందుకే పెక్కు రాష్ట్రాలలో ప్రతిపక్ష సమైక్య ప్రభుత్వాలు కుప్పకూలిపోయినది నాకి సంతోషంలేదు భయపడేటట్టేలేదు కాబట్టి అలాగే ఉండనిస్తా అటి తప్పక విధానాలను మాత్రం తుడిచిపెట్టేయడం దాను" అని ఆమె అన్నారు.

పత్రికల పుటలపై అంశుల ప్రభావం పరిశీలనకు ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 19 (పి.టి.ఐ)

ఇటీవల పత్రికలపై వచ్చిపుటలే ప్రచురించబడుతూ ఏర్పరిచిన నిర్బంధం ప్రభావాన్ని గురించి పరిశీలించడానికిగాను కేంద్ర ప్రభుత్వం వారంరోజులలో ఒక పరిశీలన బృందాన్ని నియమిస్తుంది.

రేడియో సమాచారశాఖమంత్రి శ్రీమతి నందిని సత్పథ్ పార్లమెంట్‌లో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

తిరుపతిలో ద్రావిడ భాషావేత్తల సభ

తిరువనంతపురం, జనవరి 19 (పి.టి.ఐ)

ద్రావిడ భాషావేత్తల రెండవ వార్షిక సమావేశం వచ్చే జూన్ నెల మూడవ వారంలో తిరుపతిలో జరుగుతాయి.

ప్రధాని బరువుకు 20 రెట్లు వెండి

బహూకరణ

గౌహతి, జనవరి 19 (పి టి ఐ)

అస్సాంప్రజలు నేడుసాయంత్రం కేజీలకొలదులైన ఇక్కడ జరిగిన బహిరంగసభ ఇందిరాగాంధీకి 1976 కిలోల బరువున్న వెండి దిమ్మెలను, ఒక లక్ష రూపాయల నగదును బహూకరించారు.

ఈ బహుమతిని ముఖ్యమంత్రి శ్రీ మహేంద్ర మోహన్ చౌదరి ప్రధానికి అందజేశారు

బంగ్లాదేశ్ మంత్రివర్గ విస్తరణ

ఢాకా, జనవరి 19 (పి.టి.ఐ)

నేడు బంగ్లాదేశ్‌లో మరో మంత్రులు ప్రమాణస్వీకారం చేయటంతో బంగ్లాదేశ్ మంత్రివర్గ సభ్యులసంఖ్య పదిహేనుకు పెరిగింది.

శ్రీయుతులు ఎమ్.ఆర్ సిద్దికి, శంకుతోహ్. మతిఉర్‌రహమాన్‌నేడు మంత్రివర్గం సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు.

బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ అబూ సయీద్ చౌదరి సమక్షంలో బంగ్లా భవన్ దర్బార్‌హాల్‌లో నేడు మధ్యాహ్నం జరిగిన ఉత్సవంలో ఈ ప్రమాణ స్వీకారం జరిగింది

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో ప్రత్తి సాగుకు ప్రోత్సాహం

కేంద్ర వ్యవసాయ శాఖ సహాయమంత్రి ఎ. పి. షిండే ప్రకటన

హైదరాబాద్, జనవరి 19

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని పత్తిసంబంధ అభివృద్ధిచేసే ప్రయత్నంగా అభివృద్ధి పరచడాలని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ పి షిండే నేటి సాయంత్రం ఇక్కడ అన్నారు.

కొత్త నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద ఉన్న ప్రాంతాలలో ప్రత్తి పండించడానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారని ఆయన తెలియజేశారు

ఎమ్ సి యు-5 రకం ఎక్కువ పొడుగు పింజ ప్రత్తిని నాగార్జునసాగర్ ప్రాంతంలో దాదా 50 వేల హెక్టార్లలో పండించడాన్ని వెంటనే చేపట్టవచ్చని శ్రీ షిండే తెలియజేశారు దీనివల్ల ఆదాయం ప్రత్తిని పిలక్షల పెట్టు అదనంగా ఉత్పత్తి చేయవచ్చనీ, అంతేగాక ప్రత్తి దిగుబడిని తగ్గించుకొనవచ్చునని ఆయన అన్నారు.

నేడిక్కడ జూబ్లీహాలులో ప్రత్తిపంట అభివృద్ధిపై జరుగుతున్న అఖిలభారత సదస్సు తాలూకు పర్యవసిత్య సమావేశంలో శ్రీ షిండే ప్రసంగించారు ఈ సదస్సు మూడు రోజులపాటు జరుగుతుంది.

అత్యధిక దిగుబడిని రాబట్టడానికిగాను పొంతికి సహాయం తోపాటు వ్యవసాయదారులకి సరైన ధర కలిగివచ్చేటట్టు చూడాలనీ నాణ్యమైన పత్తి అత్యధికం అయ్యేటట్టు చూడవలసిన అవసరాలను నొక్కి చెప్పారు.

ఇది వ్యవసాయిక ఉత్పత్తుల పరిణామపై ఆధారపడి ఉందని ఆయన అన్నారు.

వ్యవసాయ వ్యవహారాల సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్ మెయిని, మిక్కిలి అధిక వ్యవహారాల సలహాదారు డా. ఎస్.ఎస్ భనర్జీ వెట్ట దూముల వ్యవసాయ పథకాల డైరెక్టరు డా. ఎం. హెచ్. కృష్ణమూర్తి తమ తమ వివేదికలను సదస్సుకు సమర్పించారు.

మైసవనీ, అని ప్రత్తి పంటను అభివృద్ధి చేయడానికి చాలా అనుకూలమైనవనీ చెప్పుతూ శ్రీ షిండే మైసూరు, ఆంధ్ర ప్రదేశ్‌లోని తుంగభద్ర ప్రాజెక్టునూ, పశ్చిమ రాజస్థానిలోని కాల్వ ప్రాజెక్టునూ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ వి పుల్లారెడ్డి ప్రసంగిస్తూ అధికంగా నాణ్యమైన ప్రత్తిని ఉత్పత్తి చేయడానికిగాను తగు పరిజ్ఞానం సమకూర్చిందలనని ఉద్ఘాటించారు.

భారత ప్రభుత్వం తాలూకు వ్యవసాయ వ్యవహారాల కమిషనర్ డా. ఎ.సి. శ్రీవాస్తవ సదస్సులోని వివిధ బృందాలు చేపట్టిన పనిని వివరించారు. ఈ సదస్సును నిర్వహించడానికి సహాయం చేసిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం తాలూకు మేనేజిమెంటు కౌన్సిల్ శ్రీ పి పుల్లారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయదారులకి సరైన ధర కలిగివచ్చేటట్టు చూడాలనీ నాణ్యమైన పత్తి అత్యధికం అయ్యేటట్టు చూడవలసిన అవసరాలను నొక్కి చెప్పారు.

ఇది వ్యవసాయిక ఉత్పత్తుల పరిణామపై ఆధారపడి ఉందని ఆయన అన్నారు.

వ్యవసాయ వ్యవహారాల సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్ మెయిని, మిక్కిలి అధిక వ్యవహారాల సలహాదారు డా. ఎస్.ఎస్ భనర్జీ వెట్ట దూముల వ్యవసాయ పథకాల డైరెక్టరు డా. ఎం. హెచ్. కృష్ణమూర్తి తమ తమ వివేదికలను సదస్సుకు సమర్పించారు.

అడ్‌హాక్ కమిటీలో ముఠాల పెత్తనం: తిమ్మారెడ్డి ఫిర్యాదు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 19

జిల్లా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీలలో ముఠాల పాలనం అధికంగా ఉందనీ, అభ్యర్థుల జాబితాను కూడా ఈ కమిటీల ముఠాధిపతులే పరిశీలించి సిఫార్సు చేస్తున్నాయనీ మాజీ మంత్రి తిమ్మారెడ్డి నేడు విమర్శించారు

ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ తీసుకున్న జాబితాలపై ఆధారపడి నిర్ణయాలు గైకొనరాదనీ పరిస్థితి దరిద్రాన్నిస్తుందని పరిశీలించమని రెడ్డిలను ఒట్టి నిర్ణయం గైకొనాలని శ్రీ తిమ్మారెడ్డి కోరారు.

స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న కాంగ్రెస్‌వాదులు చెక్కుమంది టికెట్లకోసం దరఖాస్తు పెట్టుకున్నారని తీసుకున్న కమిటీలు ఈ స్వాతంత్ర్య సమరవీరులకు న్యాయం చేయలేదని శ్రీ తిమ్మారెడ్డి ఫిర్యాదు చేసారు ఈ యోధులకు అధికంగా టికెట్లు ఇవ్వాలని ఆయన వాదించారు.

స్వాతంత్ర్యాన్ని పరిరక్షిస్తున్న సైనికులకయితే అందరు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ముందుకు వస్తున్నారుగాని ఈ స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టిన ఈ వీరుల విషయం ఎవరికీ పట్టనట్టు లేదని ఆయన విచారం చేసారు

నేడు ఉదయం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు

ఈ యోధులకు కాంగ్రెసు టికెట్లుసాధించడానికి త్వరలో తాను ఢిల్లీకివెళుతున్నానని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు

శ్రీ తిమ్మారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆతరువాత పదోన్నతి ప్రదేశ్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ దృష్టికి తీసుకొనిపోగా "అదుమ్మ ఇంకా ఇక్కడే ఉంది. దీనినంతా నేడు జర్జిదపటవలసి ఉన్నది తమలాంటి కట్టిందుకు తాంగాలే నేను కాదు నేను తమ జాతత్వాన్నిసమర్థించడానికి యిత్నిన్నాను అంతత్వరగా ఇవి తొలగిపోవు" అని శ్రీ ఇస్మాయిల్ సమాధానమిచ్చారు

స్వాతంత్ర్యయోధుల పక్షాన శ్రీ తిమ్మారెడ్డి చేస్తున్న వాదనను శ్రీ ఇస్మాయిల్ సమర్థించి "ఆయన (శ్రీ తిమ్మారెడ్డి) పదేళ్ళ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఎంతమంది స్వాతంత్ర్య సమరవీరులకు స్థానమిచ్చారు" అని ప్రశ్నించారు

"స్వాతంత్ర్య సమరయోధులు చెట్ట నాటినారు ఈ చెట్ట ఫలాలను వారు తమ అనంతర సంతతిని అనుభవించనివ్వాలి. వారసులేనివారు లేనప్పుడే వారు తామే తినుకుంటవచ్చు"అని ఇస్మాయిల్ అన్నారు

శ్రీనగర్ టెలివిజన్ మే నెలలో ప్రారంభం

న్యూఢిల్లీ జనవరి 19 (యు ఎన్ ఐ)

ఈ సంవత్సరం మే లేక జూన్ నెల నుండి శ్రీనగరిలో టెలివిజన్ స్టేషన్ పనిచేయ ప్రారంభించుతుంది

జగయ్యపేట ఆస్పత్రి డాక్టరు అరెస్టు

విజయవాడ, జనవరి 19 (యుఎన్ఐ)

జగయ్యపేట అన్నారిలో నిన్న ఒక పేదవ హిళ, అర్ధరాత్రి ఇన్జెక్షన్ అమెపనికి వచ్చిందనినందుకుగాను పరిస్థితి అర్థంచేసుకుని ఆ అన్నతి అధికారి డాక్టరు లక్ష్మీనారాయణను పోలీసులు నేడు నిర్బంధించారు. డాక్టరిను సస్పెండ్ చేసారు.

పట్నూత్ర పథకంపై నిర్ణయం ప్రధానికి వదిలినట్టు వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 19

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో

డాక్టర్ ఎ.ఎన్. ఝా భౌతికాయానికి అంత్యక్రియలు

న్యూఢిల్లీ జనవరి 19 (పి టి ఐ)

నిన్న అర్ధరాత్రి మరణించిన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎ.ఎన్. ఝా భౌతిక దేహానికి నేటి మధ్యాహ్నం నిగమబోధ్ ఘాట్‌వద్ద అంత్యక్రియలు జరిగినవి.

అంతకుముందు రాష్ట్రపతి వి వి గిరి ఝా భౌతికదేహాన్ని సందర్శించారు. పలువురు కేంద్ర మంత్రులు, అధికారులుకూడా శ్రద్ధాంజలి ఘటించారు.

పంచాంగం

గురువారం, జనవరి 20

స్వస్తిశ్రీ చాంద్రమాన విరోధికృత్నామ సంవత్సర మాఘ శుక్ల తదియ ఉదయం గం. 10-28 నిం॥ వరకు తదుపరి పంచమి పూర్వాభాద్ర రాత్రి గం. 2-40 నిం॥ వరకు. తర్వాత ఉత్తరాభాద్ర వర్జ్యం ఉదయం గం 10-06 నిం॥ నుండి గం. 11-34 నిం॥ వరకు.

ఉదయము ఏ కొత్త ప్రయత్నములకూ మంచిది కాదు. వ్రీహారంగ సంబంధ విషయములు, వయోజనులు. ఉద్యోగ ప్రయత్నములు. స్పెక్యులేషన్, వ్యాపార సంబంధ విషయములు. గృహావసరాలయందు మార్పులు, శుభప్రదమైన నీయకాలవు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార ఒప్పందములకూ గృహ ములు భూములు కొనుగోలు చేయుటకూ ప్రయోజనములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, బహిరంగసభలకూ శుభము.

వ్యాపారరంగం:- వెండి, బంగారములు, స్థాళులు, షేర్లు యథాతథముగా కుదురును. మానెలు, మానెగింజలు, వ్రత్తి, జనవసార ధర హెచ్చును.

ఆంధ్రభూమి

గురువారం, 20 జనవరి 1972

ఎన్నికలు - కాంగ్రెస్ వాగ్దాన సంహిత

ఎన్నికలలో పోటీచేసే రాజకీయ పార్టీలన్నీ తమ ధ్యేయాలను సంపుటీకరించి. విషయ సూచికతోసహా ప్రచురిస్తాయి:—అదొక లాంఛనం:- అడుగుదాటరాని ఆదారం:- ప్రకటించిన సంపుటిలోని అంశాలేమిటో పార్టీ కార్యకర్తలకే వివరంగా తెలియవు:- పార్టీ చక్రాంకితాలు వేసుకున్న అభ్యర్థులలో ఎక్కువమందికి అంతకంటె తెలియవు:- ఏవో కొన్ని అంశాలు కంఠగతమవుతాయి:- వాటిని సభలలోనూ, వోటర్ల దగ్గిరా ఏకరువు పెడతారు:- వోట్లువేసే జన బాహుళ్యానికి సంపుటితో అసలే నిమిత్తంలేదు:- వోటర్లు ఏవోకొన్ని ఆశలూ, నమ్మకాలూ పెట్టుకుని, లేదా కొందరికి భయపడి తప్పితే రుణపడి, వోట్లు వేస్తారు:- ఆలోచన అనే క్రియ జోలికి పోకండా. ఎవరినో తలుచుకుని కేవలం మోజుపడి వోట్లు వేసేవారు ఎందరో ఉంటారు

ఐనప్పటికీ, ప్రతి రాజకీయ పార్టీ తన ధ్యేయాలను క్రోడీకరించి, సాధ్యమైనంతవరకూ చక్కనిభాషలో వ్రాసి కరపత్రంవంటి సంహితను ప్రచురిస్తుంది:- దాని ప్రతులను ధారాళంగా పంచి పెడుతుంది.

కాంగ్రెస్‌పార్టీ తన వాగ్దానసంపుటిని మొన్నవెలువరించింది:- రాజకీయ వర్గాలన్నింటిలోనూ కాంగ్రెస్ ఒక్కటే ఏ విధంగా చూసినా మహోన్నతమైనది:- తక్కినవి చిన్న చిన్న గుట్టలూ కొండలూ ఐతే, హిమాలయ పర్వత శ్రేణివంటిది కాంగ్రెస్:- దేశ భవితవ్యం కాంగ్రెస్ చేతులోనూ, చేతల్లోనూ, యిరుక్కుంది:- కనుక ఆ పార్టీ ప్రకటిస్తున్న కార్యక్రమాలనూ. "సత్య ప్రమాణ"గా ప్రజలకిస్తున్న హామీలనూ, స్థూలంగా పరికించడం అవసరం:- వాటి [అనగా కార్యక్రమాల. హామీల] సాధ్యాసాధ్యాల, సాధ్యబాధకాల, అవగాహన మరి మరీ అవసరం:- ఎన్నికల ముందు చెలరేగే పెనుదూళిలో అన్నీ కొట్టుకుపోయినా,- ధ్యేయ సంపుటి అవగాహన ఎన్నికల అనంతరం ఉపయోగిస్తుంది.

జాతి సర్వతోముఖాభ్యుదయానికి కాంగ్రెస్ రూపొందించిన బృహత్ కార్యక్రమంలో పది అంశాలున్నాయి:- కొలతలూ, తూకాలూ వగైరా కొలమానాలన్నింటిలోనూ పాటిస్తున్న దశాంశ పద్ధతిని పార్టీ లక్ష్య వివరణలో సైతం అనుసరించారు.

ఒకరకంగా చూస్తే ప్రకటితలక్ష్యాలలో నూతనత్వం లేదు;- క్రిందటి సంవత్సరం లోక్‌సభకు జరిగిన అర్థాంతర-ఎన్నికల సమయంలో వెలువరించిన ఆశయ సంపుటినే కొంచెం అక్కడక్కడ సవరించి, పరిష్కరించి, ప్రకటించారు:- అప్పటివాగ్దానాలు నెరవేర్చడానికి యింతవరకూ తీసుకున్న చర్యలను వివరీకరించారు:- ముఖ్య ధ్యేయాల సిద్ధికి ఆయారంగాలలో ప్రవేశ పెట్టబోయే మార్పులను సూచించారు:- ఇటీవలి యుద్ధంలో మరణించిన సైనికుల కుటుంబాలకూ వికలాంగులైన సైనికులకూ, పూర్తి సహాయాన్ని అందచేస్తామనే అంశం మాత్రం కొత్తది:- అలాగే, యుద్ధం కారణంగా నష్టపడిన, ప్రాణాలు కోల్పోయిన, సరిహద్దు ప్రాంతాల ప్రజలకు సైతం సముచిత సహాయం లభింపచేస్తామన్నారు.

అటువంటివి ప్రభుత్వం కనీస కర్తవ్యాలు:-ప్రభుత్వాల విధి నిర్వహణలో భాగం:- చెయ్యక పోవడం నేరం:- చేయడంలో ఔదార్యం లేదు:- దేశ రక్షణకోసం వీరోచితంగా పోరాడిన సైనికులకు జాతి ఎంతగానో రుణపడి ఉంది:- రుణాన్ని తీర్చుకోవడంలో మనత ఏముంది ?- వాటిని ప్రగతి కార్యక్రమాలుగా భావించడం హాస్యాస్పదం:-అని పాలసీకి సంబంధించిన అంశాలు కావు.

ప్రకటించిన దశాంశాలలోనూ, అంతర్వాహినిగా ప్రధాని శ్రీమతి గాంధీగారి మహాస్వప్నం ప్రతిఫలిస్తున్నది.

భూస్వామ్య సంస్కరణలను సత్వరం అమలు చేయడం, పూర్తిచేయడానికి దీక్ష వహించడం, మొదటి అంశం:- రెండవది సమాజంలోని బలహీనవర్గాల ఉన్నతి సాధనపట్ల ప్రత్యేక శ్రద్ధ:- వదకొండు సంవత్సరాల వయస్సు లోపు బాల బాలికలందరికీ నిర్బంధ ప్రాథమిక విద్య గరిపే కార్యక్రమాన్ని 1975 నాటికి 14 సంవత్సరాలవారికి నిర్బంధ విద్యా సౌకర్యాన్ని 1980 నాటికి పూర్తి చేయడం మూడో అంశం:- నాలుగవ వాగ్దానం గ్రామీణ ప్రాంతాల ప్రజల సమృద్ధతి:-భూములను అభివృద్ధిచేసి దశలవారీ గ్రామీణులకు- వ్యవసాయ కూలీలకు ప్రత్యేకంగా- ఉపాధి కల్పించే బృహత్ పథకాన్ని ప్రవేశ పెట్టడం:- దేశంలోని సాంకేతిక, వైజ్ఞానిక ప్రతిభ జాతీయాభివృద్ధికి తోడ్పడే పరిస్థితుల కల్పన ఐదో అంశం:-ఆరవ, ఏడవ వాగ్దానాలు నరే, సైనికులకూ, యుద్ధరంగం సరిహద్దుల ప్రజలకూ సంబంధించినవి:-దేశంలోని మైనారిటీ వర్గాల కిచ్చిన హామీలను నెరవేర్చడం ఎనిమిదవ అంశం:- ఇక పోతే సెంబరు తొమ్మిది వాగ్దానం బ్రహ్మాండమైనది:- తలుచుకుంటేనే ఆశ్చర్యాలు కలిగిస్తుంది:- దేశం ఉత్తరదిశలోని గంగానదితో ప్రారంభించి, దక్షిణాన ప్రవహిస్తున్న కావేరివరకూ, నదీ నదాలన్నింటినీ అనుసంధించి మహాద్భుతమైన జలాశయ శ్రేణి నిర్మించడం:- తద్వారా నీటికరువు అనేది మాయమవడమేకాక, నీటి రవాణాలు ఏర్పడతాయి:- పదో అంశం నగర, పట్టణ, ఆస్తిపాస్తులకు పరిమితి విధించడం:- ఇవీ దశసూత్రాలు.

వీటి వెనుకనున్న ఆశయాలకు చిరాత్పర్యాలిచ్చారు:- ఏ కార్యక్రమాన్ని ఎలా అమలు జరపాలో, తద్వారా చేకూరే సత్ఫలితాలేమిటో టూకీగా పేర్కొన్నారు:- పేదరికాన్ని తగ్గించాలి:- వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో స్వయంసమృద్ధి సాధించాలి:- విదేశాలమీద ఆధారపడే దుస్థితినుండి దేశం బైటపడాలి:- కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయపర్చాలి:- అన్నింటిని సాధించాలంటే అన్ని రాష్ట్రాలలోనూ రాజకీయంగా సుస్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడాలి:- సుస్థిర ప్రభుత్వాలను నెలకొల్పేశక్తి కాంగ్రెస్‌కు మినహా దేశంలో మరొకపార్టీకిలేదు:- అందువల్ల, కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌పార్టీ విజయం తథ్యం;- ఆ సంగతి ప్రజలందరకూ తెలుసును:- కేంద్రంలో ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని శ్రీమతి గాంధీగారు యిటీవల అద్భుతవిజయాలను సాధించి, దేశప్రతిష్ఠను యినుమడింపచేశారు:- ఆమె రాజ్యతంత్ర ప్రతిభ సాటిలేనిది - ఐనప్పటికీ రాజకీయ సుస్థిరత కొరవడితే, యిబ్బందులు వచ్చేవికదా:- రాష్ట్రాలలోకూడా సుస్థిర ప్రభుత్వాలు అవసరం:- నేటి పరిణామదశలో, శ్రీమతి గాంధీ నాయకత్వం దేశానికి అత్యవసరం:- అన్ని రాష్ట్రాలలోనూ శ్రీమతి గాంధీగారికి సంతృప్తినిచ్చే ప్రభుత్వాలు ఏర్పడాలి.

ఐతే రాష్ట్రాలలో రాజకీయ సుస్థిరత ఒక్కటే చాలునా?- మెజారిటీబలం మినహా. భవిష్యత్ దర్శనం. కార్యదక్షత అభ్యుదయ దృక్పథం - యివి ఏవీలేని వృత్తి రాజకీయనాయకుల ప్రభుత్వాలే మళ్లీ ఏర్పడితే, జనావళికి నిరాశతప్పదు:- అంతేకాదు:- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానసంపుటి పసందుగా ఉందిగాని వాటిని అమలు జరపడానికి ధనం ఎక్కడనుండి వస్తుందో తెలియదు:- ఆ ప్రస్తావన దాటవేశారు:- సుందర స్వప్నాల సంపుటిని తరచి చూస్తే, ఎన్నో ప్రశ్నార్థకాలున్నాయి.

కాశ్మీర్‌లో పరిశ్రమలు, వ్యవసాయం విస్తరణ: కొత్త పథకాలు

శ్రీనగర్, జనవరి 19 (యుఎన్‌ఐ)

కాశ్మీర్‌లోని వివిధ పరిశ్రమలను, వ్యవసాయాన్ని పండ్ తోటలను విస్తృతపరచడంద్వారా రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం ప్రయత్నించగలదు.

జమ్మూకాశ్మీర్‌లో ప్రభుత్వ రంగంలోను ప్రయివేటు రంగంలోను ఉద్యోగ అవకాశాలను హెచ్చింపచేయడానికిరానున్న రెండు సంవత్సరాల ప్రణాళిక పథకాలను ఇటీవల సమీక్షించడం జరిగింది

ప్రభుత్వ విభాగంలోని పరిశ్రమల విస్తరణకు అవసరమైన ప్రోత్సాహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది

1972-73లో వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధనకై రాష్ట్ర ప్రభుత్వం 17 కోట్ల 24 లక్షల రూపాయలను ప్రత్యేకించుతున్నది వ్యవసాయానికై నీటివనరులను పెంచడం, విద్యుచ్ఛక్తి సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది

కొత్తగా ప్రభుత్వరంగంలో పరిశ్రమలను నెలకొల్పడానికి ఆదారంగా ఉద్యోగ అవకాశాలను హెచ్చించడానికి ప్రయివేటు రంగంలో పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి కాశ్మీర్ ప్రభుత్వం వివిధ చర్యలను తీసుకుంటుంది. నిరుద్యోగులుగా ఉన్న ఇంజనీరింగ్ పట్టభద్రులు డిప్లొమా హోల్డర్లకు ఉద్యోగాలను కల్పించుతారు

విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు ఎగువ సింధు పాదిల్ ప్రాజెక్టు దిగువ దీంబ్, తావి ప్రాజెక్టులను అమలుపరుస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో వివిధ ఉద్యోగ నిర్మాణానికి జిల్లాకు 12 లక్షల ఏబదివేల చొప్పున కేటాయిస్తారు

"దర్పణం" సాహిత్య త్రైమాస పత్రిక

నల్గొండ, జనవరి 19

నల్గొండలోని యువ రచయితల సమితి కార్యాలయంలో ఇటీవల సాహితీ ప్రియుల సమావేశంజరిగింది.ఒక సాహిత్య త్రైమాసికను వెలువరించడం ద్వారా అవసరమని సభ్యులు తమ అభిప్రాయం తెలిపారు. ఇలాంటి పత్రిక ప్రచురణ ద్వారా సాహిత్యాభివృద్ధికి ఎంతో కొంత సేవ చేయగలమని, యువ రచయితలను ప్రోత్సహించడానికి అవకాశముంటుందని వారు భావించారు.

"దర్పణం" అనే పత్రిక పేరుతో గౌరవ సంపాదకులుగా శ్రీ కాంచనపల్లి దినవెంకట రామారావు ఉండాలని నిర్ణయించారు.

జనవరి మాసాంతంలోగా పత్రిక ప్రకటించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మార్చి 13వ తేదీన లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 19

లోక్‌సభ సమావేశాలు 1972 మార్చి 13వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతాయి ఈ సమావేశాలు 1972 మే 31వ తేదీనాటికి వరి సమాప్తం అవుతాయని అనుకొంటున్నారు.

కారుప్రమాదంలో చక్కెర ఫ్యాక్టరీడైరెక్టర్ మృతి

పూనా, జనవరి 19 (యుఎన్‌ఐ)

చక్కెర ఫ్యాక్టరీ డైరెక్టర్ శ్రీ భగవంతరావుజాదవ్ నేడు ఇక్కడికి 20 మైళ్ళ దూరంలో సంభవించిన కారు ప్రమాదంలో మరణించారు. ఆయనతోపాటు కారులో ఉన్న జానన సభ్యుడు శ్రీ రామ్ తెంగ్ గాయపడ్డారు.

పోలీస్ కాల్పులలో ముగ్గురి మృతి, ఇద్దరికి గాయాలు

రాష్ట్రంలోని రెండుజిల్లాలలో జరిగిన సంఘటనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

తూర్పుగోదావరిజిల్లాలో కాకినాడ సమీపగ్రామంలో గత ఆదివారం నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఉన్న తయారుచేసే షెడ్డాన్ని ధ్వంసం చేసిన ఉదిక జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు చనిపోయారు. ఒకరికి తుపాకి గుండు దెబ్బతగిలినది

ఇక్కడికి అందిన అధికార సమాచారాన్నిబట్టి ఆ ఉన్న తయారీ షెడ్డాన్ని గురించి రెండువర్గాలు తగాదా పడుతున్నాయి.

ఘర్షణ జరిగే సమాచారం ఉన్నందున అక్కడ్రాంతలో ఎవరూ ప్రవేశించరాదని కాలూకా మెజిస్ట్రేటు నిషేధాజ్ఞలను జారీ చేశారు. ఆదివారంనాడు దాదాపు ఐదారు వందలమంది అక్రమ్ తయారీ షెడ్డులో ప్రవేశించి అక్కడగల యంత్రపరికరాలను ధ్వంసంచేశారు.

ఆ సమయంలో అక్కడ ఉన్న పోలీసుపార్టీ హెచ్చరించినా ప్రజలు వినలేదు. దాదాపు పోలీసులపై కిరుగండి ఇద్దరు పోలీసులను గాయపరచారు. వారివద్దనుండి ఆయుధాలను లాగుకొన్న వ్యక్తులందరూ ముందుపార్టరికచేసిన పోలీసులు కాల్పులు జరిపారు. ఇద్దరు చనిపోయారు. ఒకరు గాయపడినారు. గాయపడిన వ్యక్తిని ఆస్పత్రిలో చేర్చారు

కాకినాడలోని పోలీసుస్టేషన్‌లో కేసు రిజిస్టరుచేశారు. దర్యాప్తుజరుగుతున్నది.

గుంటూరుజిల్లాలో మరొకరి మృతి

గుంటూరుజిల్లా రెంటచింతల గ్రామంలో కొట్టాడుకొంటున్న ఇరువర్గాలవారిని చెదరగొట్టడానికి పోలీసులు నిన్న కాల్పులు జరిపగా ఒకరు చనిపోయారు మరొకరు గాయపడినారు. ఘర్షణ పడుతున్న వారిని చెదరగొట్టడానికై పోలీసులు మొదట ప్రయత్నించగా వారు తిరుగబడటంతో ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు కొందరు కానిస్టేబుళ్ళు గాయపడినారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నది.

ఇస్మాయిల్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

అరు అంశాల పథకాన్ని గుర్తించలేకపోవడం లేదని దానివిషయం తమకు తెలియదని తగు సమయంలో ప్రధాని అన్నట్లు ఉన్నదానిని కాని పరిశీలనకు తీసుకుంటామని ఆయన అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునిగా తాము ఉభయ ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను గమనించవలసి ఉంటుందని తెలిపారు తెలంగాణాను ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు వాటి పరిష్కారం మార్గాలను ఎన్నికల ప్రణాళికలో పేర్కొనవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఒరిస్సా మంత్రివర్గం విస్తరణ

మరో డజను మందికి ఉపమంత్రి పదవులు

భువనేశ్వర్, జనవరి 19 (పి.టి.ఐ.)

ఒరిస్సా మంత్రివర్గం విస్తరణ రేపు జరుగుతుంది. ప్రస్తుతం 14 మందితో కూడిన ఈ మంత్రివర్గంలో మరో డజను మందిని ఉపమంత్రులుగా నియమించనున్నట్లు తెలుస్తుంది. దానితో మంత్రివర్గ సభ్యుల సంఖ్య 26కు పెరుగుతుంది.

నిక్సన్‌పై అభిశంసన తీర్మానానికి గ్వాలరీలోని మహిళల మద్దతు

వాషింగ్టన్, జనవరి 19 (యుఎన్‌ఐ)

వియత్నామ్‌లో అనుసరిస్తున్న విధానాన్ని పురస్కరించుకొని నిక్సన్‌ను అభిశంసించే నిమిత్తం అమెరికా ప్రతినిధుల సభకు తీర్మానం సమర్పించుండగా గ్యాలరీ నుండి సుమారు 250 మంది మహిళలు నినాదాలుచేస్తూ ఆ తీర్మానపట్ల తమ సమ్మతి ప్రకటించారు

వియత్నామ్‌నుండి అమెరికా సేనల ఉపసంహరణకు ఇప్పటికీ స్పష్టంగా తేదీ నిర్ణయించకపోవటంవల్ల నిక్సన్‌ను అభిశంసిస్తూ న్యూయార్క్‌కుచెందిన కాంగ్రెస్ సభ్యురాలు తీర్మానం సమర్పించారు. గ్యాలరీలో కూర్చున్న మహిళలు "దాంబులవర్షం కురిపించే ఉన్మాది నిక్సన్‌ను అభిశంసించండి", సేనల ఉపసంహరణకు తేదీ నిర్ణయించండి" అని నినాదాలు చేశారు.

హర్యానా ఉపమంత్రి శారదారాణి ప్రమాణ స్వీకారం

చండీగఢ్, జనవరి 19 (యు.ఎన్.ఐ)

హర్యానా చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శి శారదారాణి నేడు ఉపమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు

నేడు రాజభవన్‌లో హర్యానా గవర్నర్ బి.ఎన్. చక్రవర్తి ఆమెతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు

ఈ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యమంత్రి బన్సీలాల్ హాజరయినారు.

శ్రీమతి శారదారాణి హోంమంత్రిగా అనుభవంగల పనిచేశారు. ఆమె హోమ్ పౌర సంబంధాలు, పౌర విమానయానం, సాంస్కృతిక, పర్యాటక శాఖలను నిర్వహించుతారు. చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శిగాకూడా ఆమె ఈశాఖలను ఇంతకు క్రితం చూచేవారు.

అమర వీరుల సతీమణులకు ప్రధాని లేఖలు

న్యూఢిల్లీ, జనవరి 19

ఇటీవల పాకిస్తాన్‌లో జరిగినయుద్ధంలో వీరమరణం చెందిన మన లక్షణ శాలి తాలూకు అధికారులు జవానుల సతీమణులకు కేంద్ర పౌరవిమానయాన శాఖ అధ్యక్షులు, ప్రధాన మంత్రియైన శ్రీమతి ఇందిరా గాంధీ స్వయంగా లేఖలు వ్రాశారు దేశ రక్షణలో పాల్గొనడంగా చేసిన వీరుల సతీమణులు ఈనాడు ఒంటరిగా లేరు, దేశ ప్రజలందరూ వారికి సంబంధించిన కష్ట సుఖాలలో పాలుపంచుకొంటారనీ, వీర జవానుల సతీమణులకు వ్రాసిన లేఖలలో శ్రీమతి గాంధీ పేర్కొన్నారు.

కరలను పోగొట్టుకొన్న వీర జవానుల సతీమణుల బాధలను కొంతవరకైనా ఉపశమింపచేసి వారికి సహాయపడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పథకాలు తయారు చేశాయి. ఈ పథకాలకింద జవానుల సతీమణులకు లభించే సహాయం ఆదరంలో ఏమేరా ఇబ్బందులు ఎదురైనా, అన్యాయం జరిగినా ఆ విషయం వెంటనే తనకు వ్రాయవలసిందిగా ప్రధాన మంత్రి వారిని కోరారు.

ఈ పథకాలు అమలుజరగడంలోనుండేసి ఉన్నాకూడా ఎటువంటి సంకోచమూ లేకుండా తమ సమస్యలను తెలియచేయవలసిందిగా అమె వారిని అభ్యర్థించారు. దేశరక్షణలో ఆత్మార్పణచేసిన రక్షణ దళాల సిబ్బంది కుటుంబాలకు సహాయపడడమే హోరజన కేంద్ర మంత్రిత్వ శాఖ ధ్యేయమని శ్రీమతి గాంధీ తమలేఖలో పేర్కొన్నారు

మార్చి 13న రాజ్యసభ సమావేశాలు ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 19

రాజ్యసభ బడ్జెట్ సమావేశాలు మార్చి 13వతేదీ సోమవారంనాడు ప్రారంభమవుతాయి.

లాల్‌బహాదూర్ స్టేడియంలో జరుగుతున్న కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీల దృశ్యాలు

కబడ్డీ చాంపియన్ షిప్

రైల్వేస్, మహారాష్ట్ర మహిళల జట్ల మధ్య నేడు ఫైనల్స్‌పోటీ

హైదరాబాద్, జనవరి 19

లాల్‌బహాదూర్ స్టేడియంలో జరుగుతున్న 20వ జాతీయకబడ్డీ చాంపియన్‌షిప్ పోటీల సెమిఫైనల్స్ ఆటల సందర్భంగా నేడు మహారాష్ట్ర మహిళల జట్టు 7-9 స్కోరు తేడాతో హైదరాబాద్ జట్టును ఓడించింది.

మహారాష్ట్ర మహిళజట్టు గత 16 సంవత్సరాలుగా చాంపియన్‌షిప్ గెలుచుకుంటున్నారు.

మహారాష్ట్ర పురుషుల జట్టు నేడు పశ్చిమ బెంగాల్‌ను 14-4 స్కోరుతో ఓడించి ఫైనల్స్ చేరుకున్నారు.

సమస్తం చాంపియన్షిప్‌లోని ఇండియన్ రైల్వేస్ జట్టుకు మైసూరుకు మధ్య పోటీ అత్యంత తీవ్రంగా సాగింది. ఆట సగం సమయంలో కూడా స్కోరు చెరి సమానంగా ఉంది ఐతే ఆదనంగా ఇచ్చిన వ్యవధిలో రైల్వే జట్టు 7-4 స్కోరుతో గెలుపు సాధించింది. ఇతర సెమి ఫైనల్స్ పోటీలో పశ్చిమబెంగాల్ జట్టును విదర్భ ఓడించింది

పురుషుల ఫైనల్స్‌పోటీలో రైల్వేలూ మహారాష్ట్రలూ మధ్యమహిళల ఫైనల్స్‌లో మహారాష్ట్రలూ విదర్భలూ మధ్య పోటీ జరుగుతుంది.

జాతీయ బాడ్మింటన్ పోటీలు

హైదరాబాద్, జనవరి 19 (పి.టి.ఐ)

వచ్చేజాతీయ బాడ్మింటన్ పోటీలు డిసెంబర్‌నెలలో హైదరాబాద్‌లో జరుగుతాయి.

కబడ్డీ పోటీలను చూడదలచిన ఉద్యోగులకు అనుమతి

హైదరాబాద్, జనవరి 19

లాల్‌బహాదూర్ స్టేడియంలో జనవరి 20వతేదీన సాయంత్రం 4 గంటలకు జరిగే 20వ జాతీయ కబడ్డీ చాంపియన్‌షిప్ ఫైనల్ ఆటలను చూడదలచుకొన్న హైదరాబాదు నికింద రాబాద్ జంటనగరాలలోని ప్రభుత్వఉద్యోగులు వారు సాయంత్రం 3 గంటలకేఆఫీసు విడిచివెళ్ళడానికి అనుమతి ఇవ్వవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులుజారీచేసింది.

పంగళవారంరాత్రి నిజాంబాద్ కర్నూలుమైదానం వద్ద ఒకకారు వంపింగ్‌హౌస్ వాల్‌మెన్ ఉంటున్న షెడ్డును ఢీకొన్న సంఘటన దృశ్యాలు

జనవాక్యం

రవీంద్రభారతి దుస్థితి

ఆర్యా,

రవీంద్రభారతిని ప్రభుత్వం లక్షలు పోసి జాతీయ రంగస్థలంగా రూపొందించింది దానిప్రత్యేకవ్యవహారాధ్యక్షులు ప్రభుత్వ ప్రతినిధులే వహిస్తున్నారు. కాని రంగస్థలంమీద నాటకం ప్రదర్శిస్తున్న సమయంలో నటినటులకూ, ప్రేక్షకులకూ మధ్య స్టేజీమీద అడ్డంగా వైర్లను సగం సగం కొయ్యలా నిలబెట్టడంతో ఇవి ప్రదర్శనకు అడ్డొస్తున్నాయి. పోనీ దీని వల్ల ఫలితం ఏమన్నా వుంటుందా అదీ అదీ అ తకన్నా శూన్యం. ఆ మైక్సు సరిగా పనిచెయ్యవు. ఒకవేళ ఎప్పుడైనా పనిచేసినా (మాటిటి వాళ్ళు విన్నవించుకోగా) అంతంత మాత్రంగానే కొన్ని క్షణాలు పనిచేసి తర్వాత అవి ఇక మా పని అయిపోయిందన్నట్లుగా మూరకుంటాయి. ఇది నేను ఒక్కణ్ణేకాదు నగరంలో ఉండే చాలామంది ఔత్సాహిక సమాజ సభ్యులు, ప్రేక్షకులు గుర్తించిన విషయమే

థియేటరును కిరాయికి తీసుకుంటే నూరు రూపాయిలకు బదులు యిప్పుడు రెండు వందలు డిపాజిట్ కట్టాలనే కొత్త నిబంధనలుతెచ్చే మేనేజమెంటువారికి, కార్యక్రమానికి సరిగ్గా ఉపయోగపడని మైక్సును తొలగించి పటుత్వమైన మైక్సును ఏర్పరచడం ఏమంత కష్టమైన పనికాదనుకుంటా.

జాతీయ రక్షణనిధిని సేకరించడంలో కూడా ఓ విధంగా ఉపయోగపడుతున్న రవీంద్రభారతి విషయంలో అత్యవసరార్థం కొంత సొమ్ము ఖర్చు చేయడంలో అనవసరమైనదేమీలేదు. ఒకవేళ యీ పనిని మేనేజిమెంటువారు చెయ్యలేకపోతే నూరుకి తొంభైపాళ్ళసరిగ్గా పనిచెయ్యని అమైక్సునైనా పూర్తిగా తొలగించేసి "రవీంద్రభారతిలో మైకు లేదు. నాటకం ప్రదర్శించే వారే తమ స్వంత మైక్సు ఏరాటుచేసుకోవచ్చు "నవే నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రకటిస్తే మేలేకాదు, తోటి ఔత్సాహిక సమాజాలవారు ద్వారా నగరంలో ప్రేక్షకులు చాలా సంతోషిస్తారు

వి రామనరసింహం

కార్యదర్శి,

ఆర్.యమ్.యస్. కలాకేంద్రం

హైదరాబాదు.

బ్యాంకు డిపాజిట్లు 20 శాతం మేరకు పెరుగుదల

న్యూఢిల్లీ, జనవరి 19 (యు.ఎన్.ఐ.)

మన దేశంలోని బ్యాంకుల డిపాజిట్లు గణనీయంగా పెరిగాయి.

1970 సంవత్సరాంతంలో 6684 కోట్ల రూపాయల నుండి 1971 సంవత్సరాంతానికి 8255 కోట్ల మేరకు డిపాజిట్లు పెరిగినవి. అంటే 1171 కోట్ల రూపాయల మేరకు పెరిగినవి. ఈ పెరుగుదల 20 శాతం ఉన్నట్టు అధికారులుగా భారీ అయిన సమాచారం చెప్తున్నది.

బాంకుల్ బ్యాంకులకు ప్రతిత్రైమాసిక మార్పులలోపల బ్యాంకులు ఈ విషయంలో తీసికొనవలసింది.

నమోదైన రంగ బ్యాంకుల డిపాజిట్లు 4772 కోట్ల నుండి 5749 కోట్లకు అంటే 969 కోట్లమేరకు పెరిగినవి.

యాత్రాకేంద్రాలుగా కోటప్పకొండ చీరాల అభివృద్ధి

హైదరాబాద్, జనవరి 19

యాత్రావిషయాల శాఖామంత్రి డా. నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశంలో కోటప్పకొండ, చీరాల అన్నిసౌకర్యాలతో యాత్రాకేంద్రాలుగా అభివృద్ధి పరచబడుతాయని చెప్పారు. అల్లూరి పాలెంలో 20 ఎకరాల గిరిజన కాలనీకి జిల్లాల పాలనాధికారులు ఉపయోగించుకోవలసిందని, ఆ యా గిరిజనులకు పాతవి కొత్తవి ఇళ్ళు కాలని నిర్మాణానికి రు. 45,000 లు ఖర్చు అయింది.

దేశం అన్నిరంగాలలో త్వరితగతిన అభివృద్ధి సాధించింది. అయితే దేశంలో దారిద్ర్యాన్ని పారద్రోలడానికి ప్రజలు కష్టపడి పనిచేయవలసివుంటుంది అని మంత్రి అన్నారు.

ఈ సభకు శ్రీ జీవరత్నం అధ్యక్షత వహించారు.

ఆర్. డి. ఓ శ్రీ నాగభూషణరావు ప్రసంగిస్తూ నర్సారావుపేట డివిజన్‌లో 4800 ఇండ్లుగల 71 కాలనీలు నిర్మించబడినాయని, 5000 మంది పేద ప్రజలకు నివేశన స్థలాలు కేటాయించబడినాయని తెలిపారు.

కుమారి డొరిస్‌లోనే ప్రసంగిస్తూ 1969లో ఇక్కడ వెనుకటపొనువచ్చినందు వల్ల స్థిరపడిన దేశ ప్రజలు పొన భూతి ప్రకటిస్తూ, ఇండ్ల నిర్మాణానికి డబ్బు సహాయం చేయాలని తెలిపారు.

శ్రీ వి సాంబసామయ్య ప్రసంగిస్తూ నాణ్యగల కాలనీలు నిర్మించడానికి కాన్ఫిడెన్స్ సమావేశం రు. 1,56,200లు విరాళం ఇచ్చిందని తెలిపారు.

కొత్తపట్నంకొండకు విద్యుద్దీపాలకు సరఫరా, చీరాలకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయవలసిందనినమితిఅధ్యక్షుడు డి. కృష్ణారెడ్డి మంత్రిని అభ్యర్థించారు.

శ్రీమతి సుపర్ణదేవానందరావు కాలనీవాసులకు వస్త్రములు పంచిపెట్టారు.

బంగ్లాదేశ్‌కు త్వరలో బ్రిటన్ గుర్తింపు

విదేశాంగమంత్రి హ్యూమ్ వివరణ

లండన్, జనవరి 19 (రాయిటర్)

బంగ్లాదేశ్‌ను గుర్తించాలని ప్రకటన చేయాలని పార్లమెంట్‌లో నిన్న వచ్చిన ఒత్తిడిని బ్రిటిష్ ప్రభుత్వం తప్పించుకున్నదని కాని తగు సమయంలో ప్రకటన చేయగలమని మాత్రం వాగ్దానం చేయక తప్పలేదు.

గుర్తింపు సమస్యను బ్రిటిష్ ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని, కామన్వెల్త్ దేశాలు, ఇతర దేశాలతో ఆ విషయమే సంప్రతింపులు జరిపామని త్వరలోనే మరొకముఖ్య పరిణామ చేయగలమని విదేశాంగ మంత్రి హ్యూమ్ చెప్పారు

పరిపతి అవసరాలపై సమాచార సేకరణకు కేంద్ర సంస్థ ఆవశ్యకత

బ్యాంకింగ్ నిపుణుల బృందం సిఫార్సు

బొంబాయి జనవరి 19 (పి.టి.ఐ)

పరిపతి అవసరాలను సంబంధించిన సమాచారాన్ని సేకరించి, పరిపతిపరిస్థితి వివరాలతో అందజేసే నిష్పక్షపాతం ఒక కేంద్ర సంస్థను నెలకొల్పాలని బ్యాంకింగ్ పరిశీలకబృందం సిఫార్సు చేసింది.

యిం నియమిత బ్యాంకులకందిన శ్రీ ఎన్. పి. సాందారాజన్ అధ్యక్షతన కొందరు సభ్యులతో కూడిన ఈ బృందాన్ని రిజర్వు బ్యాంకు నియమించినది.

ఈ బృందం సమర్పించిన వివిధ వాణిజ్య బ్యాంకుల అభిప్రాయాలను సేకరించినట్లు బృందం సిఫార్సు చేసింది. ఈ సిఫారసులు కొన్ని ఇవి:

పరిపతి అవసరాలను సంబంధించిన సమాచారాన్ని సేకరించి, పరిపతిపరిస్థితి వివరాలతో అందజేసే నిష్పక్షపాతం ఒక కేంద్ర సంస్థను నెలకొల్పాలని బ్యాంకింగ్ పరిశీలకబృందం సిఫార్సు చేసింది.

యిం నియమిత బ్యాంకులకందిన శ్రీ ఎన్. పి. సాందారాజన్ అధ్యక్షతన కొందరు సభ్యులతో కూడిన ఈ బృందాన్ని రిజర్వు బ్యాంకు నియమించినది.

ఈ బృందం సమర్పించిన వివిధ వాణిజ్య బ్యాంకుల అభిప్రాయాలను సేకరించినట్లు బృందం సిఫార్సు చేసింది.

హౌసింగ్‌బోర్డుఆఫీసులో స్టేట్‌బ్యాంక్ శాఖ ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 19

గృహనిర్మాణ మంత్రి ఇందు కోటా యించినట్లుగా సౌకర్యార్థం, గాంధీభవనకు ఎదురుగా ఉన్న "గృహకల్ప" ఆవరణలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీని ఏర్పాటు చేయడం జరిగింది. 1972జనవరి 21 వ తేదీ నుండి యీ బ్రాంచీ పని ప్రారంభిస్తుంది. పనిచేసేది యీ బ్రాంచీ పనిచేయు రోజులలో ఉ. 11.00 గంటల నుండి మ. 1.00 గంటల వరకు తమ విధులను నిర్వహిస్తుంది. గృహనిర్మాణ సంస్థ తరపున జరిగే చెల్లింపులతోపాటు సామాన్య ప్రజలనిమిత్తం యీ బ్యాంకింగ్ డిపాజిట్ వ్యవహారాలను కూడా యీ బ్రాంచీ నిర్వహిస్తుంది.

సాధారణ చెల్లింపులన్నీ రొక్కం రూపంలోగాని, స్థానిక బ్యాంకు నుండి డబ్బు సేకరించే చెక్కుల రూపంలోగాని ఉండాలి. ఇతర ప్రాంతాల నుండి జరిగే చెల్లింపులు విడిగా డిమాండు డ్రాఫ్టు (హైదరాబాదులో చెల్లింపు జరిగేటట్టు) రూపంలోగాని ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ సంస్థ పేర మనీ ఆర్డర్ రూపంలోగాని ఉండాలని ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ సంస్థ అధ్యక్షులు తెలిపారు.

పౌర రక్షణమండలిలో అబ్దుల్ గనీకి సభ్యత్వం

హైదరాబాద్, జనవరి 19

మంత్రులు, పూర్వముఖులు, అధికారులు మొదలైనవారితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరరక్షణ మండలిని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. హైదరాబాదులోని అవుట్ ఉలేమా అధ్యక్షుడు, అధ్యక్షులు శ్రీ మౌల్వీ అబ్దుల్‌గనీ సాహెబు, మహబూబ్ నగర్‌కు చెందిన డా అబుల్ బుద్దూస్ సాహెబు జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరరక్షణ మండలిలో సభ్యులుగా చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ముచ్చెర్ల హరిజనుల గృహనిర్మాణానికై ధన సహాయం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, జనవరి 19

సిరిసిల్ల పంచాయితి సమితికి చెందిన ముచ్చెర్ల గ్రామంలోని 25 మంది హరిజనులకు నివేశన గృహాలు నిర్మించుకోడానికి ఒక్కొక్కరికి 1800 రూపాయలు ప్రభుత్వం అందజేసింది.

ఏ. ఎన్. ఝూకు రాష్ట్రపతి శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, జనవరి 19 (యు. ఎన్. ఐ)

గతంలో రాష్ట్రపతి అయిపోయిన శ్రీ వి. వి. గిరి ఉపరాష్ట్రపతి శ్రీ ఎ. ఎన్. ఝూకు రాష్ట్రపతి వి. వి. గిరి నేడిక్కడ రాజఘట్టంలో శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఉపరాష్ట్రపతి శ్రీ ఎన్. పి. చౌదరి తదితరులు ఝూ పార్థివదేహానికి పుష్పగుచ్ఛాన్ని ఉంచారు.

కేంద్రమంత్రులు శ్రీయుతులు ఉమాశంకర్ దీక్షిత్, రాజబహదూర్, పలువురు ఫ్రెంకుయుడ్ పార్టీలకు చెందిన పార్లమెంటుసభ్యుల తదితరులు నేడిక్కడ యం రాజఘట్టంలో శ్రీ ఝూకు శ్రద్ధాంజలి ఘటించినవారిలో ఉన్నారు.

రాజస్థాన్ గవర్నర్ సంతాపం

శ్రీ ఎ ఎన్ ఝూ మృతికి సంతాపం తెలుపుతూ రాజస్థాన్ గవర్నర్ శ్రీమహిపాల్ సింగ్ శ్రీ ఝూ ఒక లేఖ పంపారు.

శ్రీ ఝూమృతితో దేశం ఒక పరిపాలనా దక్షుని, విద్యావేత్తను కోల్పోయినదని అయన పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌కు మందులు ఆహార వస్తువులు

రష్యా విరాళం

మాస్కో, జనవరి 19

సుమారు 50 వేల రూబుళ్ళ విలువగల ఆహారం మందులు సోవియట్ రెడ్ క్రాస్ సోసైటీ విరాళంగా బంగ్లాదేశ్‌కు విమానం మీద పంపించినదని సోవియట్ వార్తా సంస్థ పత్రికించినది

రెండున్నర టన్నుల చక్కెర, 5 వేల టన్నుల పిండి 26వేల మీటర్ల వస్త్రాలు వైద్య పరికరాలను కూడా పంపినట్టు ప్రకటించినది.

29500 మంది యుద్ధ ఖైదీలు ఢాకానుండి ఇండియా తరలింపు

ఢాకా, జనవరి 19 (పి టి ఐ)

ఢాకానుండి 29500 మంది యుద్ధ ఖైదీలను భారత దేశానికి తరలించినట్లు అధికారికంగా తెలియ చేసారు. వీరిలో 717 మంది అధికారులు 1095 మంది జె. సి. ఓ. లు 25580 మంది ఇతర సైనికులు, 2497 సివిలియన్ ఖైదీలు ఉన్నారు

ఇంకా 4588 మంది యుద్ధఖైదీలను భారత దేశానికి తరలించ వలసి ఉన్నది.

ఇరాక్ నుండి ఇరాన్ జాతీయులబహిష్కరణ

మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు

బర్కరాజ్యసమితి జనవరి 19 (ఎ ఎఫ్ పి)

ఇరాక్‌నుండి ఇరాన్ జాతీయులను భారీ ఎత్తున బహిష్కరించడాన్ని గూర్చి మార్చి 6వ తేదీన జరిగే మానవహక్కుల సంఘ సమావేశపు చర్చనీయాంశాలలో చేర్చాలని బర్కరాజ్యసమితిని కోరనది

ఇరాన్ రాయబార ఫెడరేషన్ హోదాలో సమితికి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో గత మూడున్నర నెలల కాలంలోనూ 6 వేల మంది ఇరాకీలను ఇరాక్ నుండి బహిష్కరించారని తెలియ చేసారు. డిసెంబర్ 10 వ తేదీన 20 వేల మంది ఇరానీలను బలవంతంగా సరిహద్దులకు తీసుకు వెళ్ళగలిగి పంపి వేసారని అయన ఆరోపించారు.

ఫిబ్రవరి 19 తేదీన సుమతీకౌశల్ నృత్యప్రదర్శన

హైదరాబాద్, జనవరి 19

జాతీయ రక్షణనిధి సేకరణ సహాయ సంఘ సమావేశం నిన్న శ్రీ డి. సూర్యనారాయణస్వామి అధ్యక్షతన జరిగింది.

ఫిబ్రవరి 19వతేదీన రవీంద్ర భారతిలో శ్రీమతి సుమతీకౌశల్ బృందంవారి నృత్య ప్రదర్శన ఏర్పాటుచేసి, వచ్చిన ఆదాయాన్ని జాతీయ రక్షణనిధికి విరాళం ఇవ్వాలని సభ్యులు తీర్మానం అమోదించారు

మొత్తం పాకిస్తాన్ పాలనకు అధికారమిస్తాననే భుట్టో

సూచనకు ముజీబ్ తిరస్కృతి

ఢాకా, జనవరి 19 (యు. పి. ఐ)

పాకిస్తాన్ సమైక్యత రక్షణకు తాను సర్వస్వాని ముజీబ్‌కు అధికారం అప్పగించవలసినదే దుట్టో సూచనను బంగ బంధు నిన్న తిరస్కరించారు.

"పాకిస్తాన్ అవసరంలేదు" అని షేక్‌ముజీబుర్‌రహమాన్ ఖండితంగా చెప్పారు

పార్టీలలో భుట్టో చేసిన ఆ ప్రకటనను పతిత విలేకరులు తన దృష్టికి తీసుకు వచ్చినప్పుడు ముజీబ్ ఆశ్చర్యం ప్రకటించారు

పాకిస్తాన్ పదాని పదవీ బాధ్యతలు ముజీబ్ చేపట్టడానికి లోగడప్రతిపాదించిన నది పదానంగా భుట్టో సూచించినట్లు అంటే ఆ సూచన వెనుక ఏదో ఉద్దేశం ఉన్నదని ముజీబ్‌కు సన్నిహిత వర్గాలవారు అన్నారు.

భుట్టో చేసిన సూచనను బంగ్లాదేశ్‌లో పెద్దగా ఎవరూ పట్టించుకునేదాంచడం లేదని రాజధానినుండి ఎ. పి విలేకరి తెలిపారు

1970 ఎన్నికల అనంతరం తూర్పు పాకిస్తాన్‌లో జరిగిన పోరాటం యాహ్యాఖాన్ కుట్రలకు భుట్టోదే కార్యత్వాని ముజీబ్‌తో సహా బెంగాలీలు భావిస్తున్నారు. భుట్టోపై అనుమానాలు ఉన్నందువల్ల ఈ సూచనను ఎవరూ పెద్దగా పట్టించుకోనే అవకాశమేలేదు అంతేకాక తూర్పు పాకిస్తాన్‌లో ముజీబ్, పశ్చిమ పాకిస్తాన్‌లో తాను మెజారిటీ పార్టీ నాయకులమనే భుట్టో కార్యక్రమరీతి అనుమానాలు లేదారీస్తున్నాయి. 313 స్థానాలుకల పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో 167 స్థానాలు గెలుచుకున్నదానే మొత్తం దేశంలో మెజారిటీ పార్టీ నాయకుడనే ముజీబ్ చెప్పిన మాటను భుట్టో ఇంకా అంగీకరించవలసిఉన్నదని ఎ. పి విలేకరి వ్రాసారు.

జాతీయ అసెంబ్లీ సమావేశాన్ని ఇప్పుడే ఏర్పాటు చేస్తే, తూర్పు పాకిస్తాన్ నుండి ఎన్నికైన సభ్యులెవరూ హాజరుకారు కాబట్టి అప్పుడు బంగ్లాదేశ్ అనేది పేరుగా ఉన్నట్టు స్పష్టమవుతుందనీ, ఉభయ ప్రాంతాలూ తిరిగి ఏకమయేట్టు ప్రయత్నించనవసరం లేదని పాకిస్తాన్ ప్రజలు చెబితే, జాతీయ అసెంబ్లీ సమావేశాన్ని లేదా ఏర్పాటుచేస్తానని భుట్టో అన్నారని ఆ విలేకరి పేర్కొన్నారు

ఆ విధంగా బంగ్లాదేశ్ ఆవిర్భవణను గుర్తించేలోపులు సేరుగానే గుర్తిస్తే సరిపోదా అని కూడా భుట్టో అన్నారు. ఆ తరువాత బంగ్లాదేశ్ గుర్తింపునకు కూడా భుట్టో రెండు షరతులు విధించారు. బంగ్లాదేశ్ నుండి భారతసేనలు పైదొలగాలనేది వాటిలో ఒకటి 400 కోట్ల డాలర్ల మేరకు అప్పులు అన్నవి వాటిపై లేదా ఏదో ఒకరూపంలో ఉభయ ప్రాంతాలమధ్య సంబంధాలపై ముజీబ్‌తో చర్చలు జరపవలసేది రెండవ షరతని ఏ.పి. విలేకరి తెలిసినట్టు న్యూఢిల్లీ నుండి యు.ఎన్ ఐ విలేకరి తెలిపారు.

ఎయిర్ హోస్టెస్‌లు, స్టీవార్డుల అలవెన్సుల హెచ్చింపు

న్యూఢిల్లీ, జనవరి 19 (యు. ఎన్. ఐ)

వేతనాలకు సంబంధించి జరిగిన కొత్త ఒప్పందాన్ని అనుసరించి ఇండియన్ ఎయిర్‌లైన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సిబ్బందికన్నా ఎయిర్ హోస్టెస్‌లకు స్టైలిస్ స్టీవార్డులకూ అలవెన్సు కొంత ఎక్కువగా లభించుతుంది

ఎయిర్ హోస్టెస్‌లు స్టైలిస్ స్టీవార్డులు విమాన సిబ్బంది క్రిందనే లెక్కకువస్తారు. పదహారు గంటలకాని లేక అంతకుమించి కాబోరు బిడ్ సర్వీసులో అగవలసివస్తే ఇప్పటివరకు 40 రూపాయల అలవెన్సు లభించేది, నవరించబడినరేట్లు ప్రకారం ఇప్పుడు వారికి అరువది రూపాయలు లభించుతాయి. ఎయిర్‌లైన్స్ జనరల్ మేనేజర్‌కు రోజుకు 50 రూపాయల అలవెన్సు మాత్రమే లభించుతుంది.

ప్రముఖ నక్సలైట్ నాయకుడు సర్కార్ లొంగుబాటు

కలకత్తా, జనవరి 19 (యు. ఎన్ ఐ)

మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీ కేంద్ర కమిటి సభ్యుడూ, పశ్చిమ బెంగాల్‌రాష్ట్ర కార్యదర్శి అయిన సాధన్ సర్కార్ గత రాత్రి పోలీసులకు లొంగిపోయినట్టు తెలిసినది.

బారు మజూందార్ పక్షానికి చెందిన ముఖ్యులైన నాయకులలో అయన ఒకరు.

పశ్చిమబెంగాల్, బీహార్, ఆంధ్రప్రదేశ్‌లలో జరిగిన పలుసంఘటనలతో సంబంధంకల్పుదనే అనుమానంతో అయనకోసం పోలీసులు అన్వేషిస్తున్నారు.

ముజీబ్‌కు లెబనాన్ మాజీ ప్రధాని శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జనవరి 19 (యు ఎన్ ఐ)

స్వతంత్రంగా బంగ్లాదేశ్‌కు తిరిగి వచ్చినందుకు షేక్‌ముజీబుర్‌రహమాన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ లెబనాన్ మాజీ ప్రధాని ఎహిద్‌కరామీకు సందేశం పంపారు.

మిలాయ్‌తోపాటు మిహాయ్‌లో సైతం హత్యాకాండ

వందమంది స్త్రీలు, పిల్లలను బలిగొన్నట్టు వెల్లడి

వాషింగ్టన్, జనవరి 19 (యు ఎన్ ఐ)

1968 మార్చి నెలలో దక్షిణవియత్నామ్ మిలాయ్‌లో హత్యాకాండ పాల్పడిన గుంటల్లో ఆ పసిబాలికల మరో గ్రామంలో ఒక స్త్రీలు, పిల్లలు, వృద్ధులను సుమారు వందమందిని అమెరికన్ సైనికులు చంపి వేసారని అమెరికన్ అర్మీలిస్టు సీమోర్ హర్ష్ తెలిపారు.

మిలాయ్‌హత్యాకాండను ముందుబయట పెడ్డ 1970వ సంవత్సరపు లిట్టర్ బహుమతి ఇచ్చారు.

మిలాయ్ హత్యాకాండపై దర్యాప్తు జరిపిన అమెరికన్ సైనికాధికారవర్గ నివేదిక వార్తా ప్రతిని అందజేసి సంపాదించి దాని ఆధారంగా నిన్న 'న్యూయార్క్ టైమ్స్' అనే పత్రికలో మరొకవ్యాసం వ్రాసారు.

మిలాయ్ అనే గ్రామం మిలాయ్ కి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరాన ఉంటుంది. ఆ గ్రామంలో అన్ని వయస్సులతో కూడిన పురుషులు, స్త్రీలు, పిల్లలు వృద్ధులు. సుమారు వందమంది వరకు ఆ గ్రామంలో ఉండి ఉంటారు. లెఫ్టినెంట్ కాలిన్ పి. లింగ్‌గో అనే సైనికాధికారి ఆదేశంపై వరుసగా పైకులతోను అమెరికన్ సైనికులు ఆ గ్రామం పైకాల్పులు జరిపారని హర్ష్ తెలిపారు

అదికేవలం ఇద్దరుమనిషి సైనికుడు బ్యాబ్యానించినట్టు కూడా హర్ష్ తెలిపారు

బంగ్లాదేశ్‌కు జపాన్ బియ్యం

సమితి ఆధ్వర్యంలో పంపడానికై చర్చలు

ఐక్యరాజ్యసమితి, జనవరి 19 (ఎ.ఫ్)

బంగ్లాదేశ్ ప్రజలకు సమితి తాత్కాలిక సహాయంగా 86 లక్షల 50 వేల రూపాయల విలువగల జపాన్ బియ్యాన్ని విరాళంగాపంపే విషయంపైఐక్యరాజ్యసమితితో చర్చలు జరపాలని జపాన్ ప్రభుత్వం నిర్ణయించినట్టు స్థానిక జపాన్ దౌత్యప్రతినిధి ప్రకటించారు.

గత మార్చిలో సైనిక పోరాటిక చర్యలు ప్రారంభమైనప్పటి నుండి బంగ్లా ప్రజలకు జపాన్ సహాయం చేసూనే ఉన్నదనీ ఇండియాలోని శరణార్థుల కోసం 366 లక్షల రూపాయల విలువగల బియ్యం పంపించినదని ఆయన అన్నారు.

ముల్తాన్‌కు పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో ప్రయాణం

న్యూఢిల్లీ, జనవరి 19 (యు ఎన్ ఐ)

పెషావర్‌నుండి ఐదురోజులపాటు దక్షిణం చిన పంజాబ్ పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో శ్రీనగర్‌నుండి నేడు ముల్తాన్‌కు వెళ్ళారు.

భుట్టోవెంట ఆయన రాజకీయ వ్యవహారాలమంత్రి గులామ్ ముస్తఫా జాతోయ్ కూడా ముల్తాన్ వెళ్ళినట్టు పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది.

రొడీషియా మాజీ ప్రధాని అరెస్టు

సాలిస్బరీ, జనవరి 19 (ఎ ఎఫ్ పి)

దక్షిణ రొడీషియా మాజీ ప్రధాని గార్‌ఫీల్డ్‌టాడ్‌ను, ఆయనకుమద్దతుదారుడ్ స్మిత్ ప్రభుత్వం నిన్న నిర్బంధించినది.

స్మిత్ నాయకత్వాన కలం అల్పసంఖ్యాకవర్గ శ్వేతజాతి ప్రభుత్వాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. బ్రిటిష్ ప్రభుత్వంతో ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందాన్ని కూడా ఇండియా వారు ఇటీవల అనుమతిలేకుండా పలుసభలలో ప్రసంగించారు.

కులతత్వం వల్లనే వెనుకకు బడిన తనం

పాట్నా, జనవరి 19 (పి. టి. ఐ)

బిహార్‌లో అపారమైన ప్రకృతి సంపదఉన్నా ఈ రాష్ట్రం వెనుకబడి ఉండడానికి ఇక్కడి ప్రజలు అన్ని సమస్యలను ఇరుకు దృష్టితో చూడడమే అలా పరకు కారణమనీ ఇక్కడి ప్రజలు 'వర్గ కుల తత్వాన్ని' పెంచుకుంటున్నారనీ ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు.

"ఈ దురాదాన్ని ఎలా తొలగించాలో నేనేమీ చెప్పలేను. బిహార్ ప్రజలే స్వయంగా ఆలోచించి ఏదో ఒక పరిష్కారం కనుగొనాలి" అని ఆమె అన్నారు.

బిహార్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని పర్యాటన ప్రారంభించినా ఈ రాష్ట్రంలో ఇక్కడ తొలి బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆమె పై విధంగా విమర్శించారు

డాక్టర్ చౌహాన్‌ను సంప్రదించండి

48 సంవత్సరాలు నిండిన ప్రఖ్యాతిగాంచిన వైద్యులు (గవర్నమెంట్ రిజిస్టర్డ్) శ్రీ పురుషుల అంతరంగిక వ్యాధుల చికిత్సలో సిద్ధహస్తులు నూతనోత్సాహాన్ని, మారిన శక్తిని పొందడానికి శ్రీ చౌహాన్ వైద్యం చికిత్సపొందండి. సమయాలు ఉ. 8నుంచి సా. 1-00 వరకు 4-00 నుంచి రాత్రి 9 గంటల వరకు మేనేజరును కలవండి.

కుర్దీప్ మెడికల్ హాల్

Estd: 1947.

ముకరంజాహిల్రోడ్, మొజంజాహి మార్కెట్ వద్ద, ప్రీమియర్ టైర్స్ ఎదుట హైదరాబాద్. ఫోన్: 52237

(Khan & Sons)

అమృతాంజన్ గ్రేప్‌మిక్స్చర్

పాప ఆరోగ్యానికి, సంతోషానికి దివ్యామృతం.

అజీర్ణం, వాయువు, కలతనిద్ర, వాంతులు, విరేచనాలవంటి బాధలు వెంటనే తగ్గిపోతాయి. ఆకలి, దీర్ఘశక్తి బాగా ఉంటాయి. పాపాయి ఆరోగ్యం బాగుపడుతుంది.

అమృతాంజన్ లిమిటెడ్

FDS AG 1660 TEL A

ప్రిన్స్ బ్లేడ్ ఈకవలె మెత్తగా వుంటుంది

వాడండి ఫ్లోరో కార్టన్ అంచుగలదు

Prince BLUE BLADE



తలనొప్పి జ్వరము పనిచేయకుండ ఉండి మీరు ఎన్ని సార్లు తలనొప్పిని ఎక్కువ సేపు అనుభవించేరు?

అవేదన్ మీ తలనొప్పికి నివారిణి కావచ్చును. పరిక్షించండి. దానిలో ఆశ్చర్యకరమైన ఎరుకలు ఉంది.

ఆశ్చర్యకరమైన ఎరుకగల అవేదన్ తలనొప్పి జలుబు జ్వరాలు నివారణకు, నిద్రలేమి కైక ఉపశమనమును కలిగిస్తుంది.

SQUIBB SARABHAI CHEMICALS

(స్క్విబ్ సారాభాయ్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్ వారి తయారీ. ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆధునిక పద్ధతులలో తయారు చేయబడినది.)

DELIPI MEMA 83/71 TEL

వచ్చే ఏప్రిల్ నెలలో రాజ్యసభ ఎన్నికలు

న్యూఢిల్లీ, జనవరి 19 (యు.ఎన్.ఐ)

మార్చి నెలలో రాష్ట్ర అసెంబ్లీకు కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగి అక్కడి కొత్త ప్రభుత్వాలు ఏర్పడిన తరువాతనే రాజ్యసభ ఎన్నికలు జరుగుతాయి.

రాజ్యసభ సభ్యులలో మూడవ వంతు మంది పదవీకాలం ఏప్రిల్ రెండవతేదీతో ముగుస్తుంది.

ఈ విధంగా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడానికిగాను మామూలుగా ఏప్రిల్ 2వ తేదీకి ముందుగానే ఎన్నికలు జరిగేవి. ఈసారి యీవిధంగా ఎన్నికలు జరపడం సాధ్యంకాదని ఎన్నికల కమిషన్ భావించినది. దీనికి సభ్యుల పదవీకాలం పూర్తికాక ముందే కొత్తసభ్యుల ఎన్నిక జరగాలనే నిబంధనకూడా ఎదురేలేదు.

మార్చిలో ఎన్నికలు జరిగిన తరువాత కొత్తఅసెంబ్లీలు,మంత్రివర్గాలుఏర్పడడానికి కనీసం 20 రోజులు పడుతుంది. కాబట్టి మార్చినెలాఖరులోగానే రాజ్యసభ ఎన్నికలు కూడా జరపడం సాధ్యంకాదని ఎన్నికల సంఘంభావించినది.

ఏప్రిల్ 2వ తేదీతో సభ్యత్వం పూర్తయ్యే వారాలో డిప్యూటీచైర్మన్ బి. డి. జాత్తీ, విదేశీ వాణిజ్య మంత్రి ఎల్. ఎన్. మిశ్రా, మాజీ విదేశీ వ్యవహారాల మంత్రి ఎం. సి. లాగ్లా వైస్ - చైర్మన్ అక్బర్ అలీఖాన్, మాజీఅటార్నీ జనరల్ నేతల్వాడ్, సేవలింగపార్టీ నాయకులు శ్రీ రాజనారాయణ్ ప్రముఖులు.

సభ్యత్వం పూర్తయ్యేవారిలో పదిమంది కాంగ్రెస్ సభ్యులు

ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నికైన శ్రీఎం. వి. కృష్ణ, శ్రీ అబ్బగోనిఅలీఖాన్, శ్రీకే వి. మల్లికార్జునుడు, శ్రీ కోట పున్నయ్య, శ్రీ జె. సి. పాలెట్టి, శ్రీమతి యశోదాదేవి సభ్యత్వం ఏప్రిల్ ప్రథమతేదీతో పూర్తవుతుంది.

వెటర్నరీ ఇన్స్పెక్టర్లకు స్వల్పకాలిక బి. వి. ఎస్. సి. కోర్సు

నల్లగొండ, జనవరి 19 (ఎ. ఎస్. ఎస్)

వెటర్నరీ ఇన్స్పెక్టర్లకు స్వల్పకాలిక బి. వి. ఎస్. సి. కోర్సుని ప్రారంభిస్తారు. ఈ విషయంలో ప్రభుత్వం ఉత్సాహం జారీ అయినదని రాష్ట్ర వెటర్నరీ ఇన్స్పెక్టర్ సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. రామచెడ్డి తెలిపారు.

భువనగిరిలో ఇటీవల జరిగిన నల్లగొండ జిల్లా వెటర్నరీ ఇన్స్పెక్టర్ సంఘ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ అయన పై విషయం చెప్పారు.

భువనగిరిలోని ప్రాంతీయ పశుగణాభివృద్ధి శాఖకు చెందిన డాక్టర్ బాబర్ పాల్గొనే సమావేశానికి ప్రారంభోత్సవం చేసారు

జిల్లా సంఘం అధ్యక్షునిగా శ్రీ సయ్యద్‌గౌస్ ఖాదీర్, కార్యదర్శిగా శ్రీ వి. రామారావు ఎన్నికైనారు

అంధులకు ఉపాధి కల్పనకై సినిమా ప్రదర్శన

హైదరాబాద్, జనవరి 19

అందులు, వికలాంగులకు ఉపాధి కల్పనకై అమ్మకపు వస్తువులు తయారుచేయడంలో అందుకు అవసరమైన నిధులను "కళ్ళు కన్నులు" సినిమా ప్రదర్శనద్వారా సేకరించాలని తీర్మానించారు.

ఈనెల 26వ తేదీ ఆదివారం ఉదయం 10-30కి లిబర్టీ థియేటర్‌లో జరిగే యీ సినిమా ప్రదర్శనతో సమాజంలోని యీ వర్గాలకు కావలసిన కార్యక్రమాలను చేపట్టనున్నారు

ఇజ్రాయిల్ విమానాలపై పాలస్తీనా దాడి

టెల్‌అవీవ్, జనవరి 19 (యు ఎన్ ఐ)

ఇజ్రాయిల్ విమానాలపై పాలస్తీనా ఉగ్రవాదులు దాడి చేసారని ఇజ్రాయిల్ ప్రకటించింది. ఇజ్రాయిల్ ఆధీనంలోని ఆక్రమిత ప్రాంతాలలోని ఇజ్రాయిల్ విమానాలపై ఈ దాడి జరిగినదని ఇజ్రాయిల్ ప్రకటించింది.

ఈ దాడిలో ఎవరికి గాయాలు కలిగినట్టు తెలియలేదు. ఇజ్రాయిల్ విమానాలు సురక్షితంగా తిరిగి వచ్చినట్టు ఇజ్రాయిల్ ప్రకటించింది.

DEEPAK TRANSPORT AGENCY H.O. HYDERABAD

దీపక్

ట్రాన్స్‌పోర్ట్ ఏజన్సీ

పాత ఫీల్‌ఖానా, హైదరాబాద్-12

తెలంగాణ ప్రాంతం, అదిలాబాద్, బ్యాంక్ వీధిలో నేడు మధ్యాహ్నం 12-30కు మరొక బ్రాంచీని



ఉస్మానియా యూనివర్సిటీ బి. ఇ పరీక్షలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయిన ఒక విద్యార్థికి ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ పక్షాన ముఖ్యమంత్రి పి వి. నరసింహారావు స్వర్ణ పతకం బహూకరిస్తున్న దృశ్యం

బంగ్లాదేశ్ గుర్తింపుపై పరస్పర సంప్రతింపులు

వివిధ రాజ్యకూటములు ఒకేరోజున ప్రకటనలు చేసే సూచన

మాస్కో, జనవరి 19 (రాయిటర్)

సోవియట్ అధికార వార్తా పత్రిక "ఇజ్వెస్తియా" బంగ్లాదేశ్‌ను సార్వభౌమాధికారంగల ప్రజాస్వామిక గణతంత్రరాజ్యంగా పేర్కొనడంతో యీనూతన దేశాన్ని గుర్తించడానికి రష్యా సంసిద్ధమౌతున్నదని అభిజ్ఞ వర్గాలవారన్నారు.

త్వరలోనే మాస్కో సందర్శించనున్నట్లు బంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ చెప్పినట్లుకూడా ఇజ్వెస్తియా వ్రాసింది.

బంగ్లాదేశ్ సాంతంత్ర్యోద్యమానికి పూర్తిమద్దతు ఇచ్చినదని ముజీబ్ చెప్పినట్టు "ప్రావ్దా" వ్రాసింది.

